

## తేటనీటిలో తేలిపోతూ..

గాలివాలులో సాగే నౌకా యానం భలేగా ఉంటుంది. అలల ఊపులో తియ్యని తలపులు తొంగి చూస్తాయి. కానీ, ఈ తేటనీటి యేటిలో విహారం ఇంతకుమించిన అనుభూతినిస్తుంది. నది అడుగును సైతం కడిగిన ముత్యంలా చూపించే జలాల స్వచ్ఛత అచ్చెరువొందిస్తుంది. నీళ్ల ల్లో విహరిస్తున్నా.. గాల్లో తేలినట్టు అనిపిస్తుంది. ఈశాన్య రాష్ట్రం మేఘాలయలో పారే ఉంగోట్ నది విశేషమిది. షిల్లాంగ్‌కు 85 కిలోమీటర్ల దూరంలో దావ్కీ పట్టణ సమీపంలోని ఉంగోట్ నది పర్యాటకులకు స్వచ్ఛధామం.